క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి వితరణ



గుడివాడరూరల్: స్థానిక బంటుమిల్లి రోడ్డులో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు రాజగోపుర నిర్మాణానికి శనివారం మోహన్‌లాల్ రాజేంద్రకుమార్ తన తల్లి శాంతిదేవి జ్ఞాపకార్థం రూ.25,116 అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రాల హరిబాబు వివరాలు వెల్లడించారు. ఈవో షణ్ముఖం నటరాజన్, తుంపూడి నాగవెంకట సాంబశివరావు, జోగా సూర్యప్రకాశరావు, రావులకొల్లు సుబ్రహ్మణ్యేశ్వరరావు, జ్యోతుల శ్రీనివాసరావు, పోకూరి లక్ష్మీ వెంకట సుబ్రహ్మణ్యం, రాజనాల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

పశువులకు ఆహారం, నీరు అందజేత

గుడివాడరూరల్: స్థానిక బైపాస్‌రోడ్‌లోని మున్సిపాలిటీ పశువుల దొడ్డిలో ఉన్న పశువులకు శనివారం అరటిపండ్లు, ఇతర ఆహార పద్దార్థాలను, తాగునీటిని సామాజిక వేత్త మాచర్ల రామకృష్ణ (ఆర్కే) తన వారియర్స్‌తో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల యజమానులు రోడ్ల మీద పశువులను వదిలేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలగుతోందన్నారు. మున్సిపల్ సిబ్బంది పశువులను దొడ్డిలో నిర్బంధించడంతో కనీస ఆహారం, నీరు, వసతి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. అక్కడ స్థానికులు తన దృష్టికి తీసుకు రావడంతో ఆహారం, నీరు అందజేశామన్నారు. ఆర్కే వారియర్స్ సభ్యులు పాల్గొన్నారు.

సంప్రదాయ సంక్రాంతి సంబరాలు



పామర్రు: స్థానిక హితమ్ స్కూల్ లో సంప్రదాయ సంక్రాంతి పండుగ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులను ధరించి చిన్నారులకు భోగిపళ్లు, ముగ్గుల పోటీలు, భోగిమంటలు, పాల పొంగళ్లు, గాలి పటాలు ఎగురవేయటం, బొమ్మల కొలువులను ఏర్పాటు చేశారు. హితమ్ స్కూల్ ప్రిన్సిపాల్ నందిపాటి హేమంత్‌రెడ్డి, ఘంటసాల కళాపీఠం అధ్యక్షుడు వెంకట మురళీకృష్ణ, ఉపాధ్యాయులు తనూజ, సూర్యనారాయణ, శ్రీలక్ష్మి, ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సందడి

కైకలూరు: సంక్రాంతి పండుగ నేషనల్ స్కూల్‌లో ముందే శనివారం కనిపించింది. చిన్నారులు గొబ్బెమ్మల వద్ద ఆటలాడుకున్నారు. సంక్రాంతి ముగ్గులు, హరిదాసు వేషధారణ ఆకట్టుకుంది. శ్రీకృష్ణుడు,గోపికలునృత్యాలుఅలరించాయి. సంప్రదాయదుస్తుల్లోహాజరయ్యారు.నేషనల్ స్కూల్ యాజమాన్యం ఏర్పాట్లును పర్యవేక్షించింది.

సిమెంట్ బల్లల ఏర్పాటు



పమిడిముక్కల: అగినపర్రులో మాజీ సర్పంచ్ యలమంచిలి నాగేంద్రరావు జ్ఞాపకార్థం కుమారుడువైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ప్రధాన సెంటర్‌లో రూ.40 వేల వ్యయంతో 10 సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. శశ్మశానవాటిక బల్లలు ఏర్పాటు చేసినట్లు గణేష్ తెలిపారు. మరో 15 బల్లలు తీసుకువచ్చి గ్రామంలోని కాలనీలన్నింటిలో కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న గణేష్‌ను గ్రామస్తులు అభినందించారు.

గుంటూరు వెళ్లి పింఛన్ అందజేత



కలిదిండి: గ్రామ వలంటీర్లు సీఎం వైఎస్ జగన్ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. కిడ్నీ సంబంధిత సమస్యతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కలిదిండి మండలం చినతాడినాడ గ్రామానికి చెందిన బిరుదుగడ్డ కన్నయ్యకు ఆ గ్రామ వలంటీర్ యాళ్ల శైలజ తన సొంత ఖర్చులతో శనివారం అక్కడికి వెళ్లి పింఛన్ సొమ్ము అందజేసింది. వలంటీర్ శైలజను ఎంపీడీఓ దినతేజ్, సచివాలయం సిబ్బంది అభినందించారు.

రూ.10 లక్షలతో ప్రహరీ నిర్మాణం

గుడ్లవల్లేరు: చంద్రాల శివారు సింగలూరులోని శ్మశాన వాటికకు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి నిధులు రూ.10 లక్షలతో ప్రహరీ నిర్మిస్తున్నామని సంఘ సేవకుడు, శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ తెలిపారు. ప్రహరీ నిర్మాణం నిమిత్తం పునాదిని పొక్లెయిన్‌తో తీయించారు. ప్రహరీ నిర్మాణానికి ఎంపీ ద్వారా నిధులు ఇప్పించిన గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)కి ఆయన తమ కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని వర్గాలకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే డీఎన్నార్



ముదినేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్ : ఎస్టీలతోపాటు ఇతర అన్ని వర్గాలకు జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కొన్ని దశబ్దాల కిందట ఉత్తరాంధ్ర నుంచి గ్రామానికి వలస వచ్చిన వందలాది మంది కోయదొరలు, కొండరెడ్లు, ఇతర గిరిజన తెగలకు చెందిన వారున్నారు. వీరు ఎస్టీలుగా రెవెన్యూ శాఖ నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందడానికి అనేక సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించి తమను ఎస్టీలుగా గుర్తించాలని టీడీపీ పాలనలో అనేకమార్లు కోరినప్పటికీ ఎవరూ పట్టించుకోలేదు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు చొరవ తీసుకొని సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేయగా ఈ కమిటీ సభ్యులు గతేడాది గ్రామంలో పర్యటించి వీరి ఆచార వ్యవహారాలను పరిశీలించి రాష్ట్ర స్థాయి అధికారులకు నివేదిక అందజేశారు. దీని ఆధారంగా వీరిని ఎస్టీలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై మండలంలోని గురజ ఎస్టీ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీల చిరకాలవాంఛ ముఖ్యమంత్రి జగనన్న చొరవతో పరిష్కారమైనట్టు చెప్పారు. ఇక ముందు వీరి పిల్లలు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందవచ్చని చెప్పారు. చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించిన ముఖ్యమంత్రి జగన్, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ఎస్టీలందరికీ త్వరలోనే కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ మంచాల సరస్వతీ, సొసైటీ అధ్యక్షుడు మోటూరు వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు శీలం రామకృష్ణ, పుట్టి సుబ్బారావు, జాస్తీ రాజేంద్రప్రసాద్, గంటా కోటేశ్వరరావు, మరీదు వసంతరావు, పేర్ని పృథ్వీ, తహసీల్దార్ కే శ్రీనివాస్, పాల్గొన్నారు.

రోల్‌మోడల్‌గా గ్రీన్ విలేజ్..

కైకలూరు: వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్ కాలనీని నియోజకవర్గంలోనే రోల్ మోడల్‌గా నిలుపుతామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. జగనన్న గ్రీన్ విలేజ్‌లో రూ.5.91 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న మంచినీటి పైపులైను పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో 12 వేల మందికి ఇంటి స్థలాలను అందించామని, ఒక్క ఏలూరు రోడ్ గ్రీన్ విలేజ్‌లోనే 3 వేలు అందించామని చెప్పారు. లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు బలే నాగరాజు, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు కూరెళ్ల బేబీ, ముస్లిం మైనార్టీ విభాగ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రఫీ, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, బుసనబోయిన శ్రీనివాసరావు, కరేటి రాంబాబు, సాంబశివరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మూర్తి, పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం..

కలిదిండి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని కోరుకొల్లులో రూ.32 లక్షలతో చేపట్టే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన కార్యాలయ నిర్మాణానికి శనివారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.



కోరుకొల్లులో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

చందన ఉమామహేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ చన్నంశెట్టి కోదండ రామయ్య, అంకెం నరసయ్య, తలారి వీరుళ్లు, ఉపసర్పంచ్ చన్నంశెట్టి నాగరాజు, మసీముక్కు వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పాము రవి కుమార్, చన్నంశెట్టి శ్రీకాంత్, చన్నంశెట్టి మాతారావు, చన్నంశెట్టి సోమేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లాని పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

ఐనంపూడి(పామర్రు): అందరి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని ఐనంపూడి గ్రామం ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఎంపీ నిధులు రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఈ నిర్మాణం వలన స్థానికంగా ఉన్న ప్రజల పలు కార్యక్రమాలను నిర్వహించుకునే అవకాశాలు ఉన్నాయని అన్నారు. గ్రామ సర్పంచ్ భట్టు పరంజ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, ఎంపీటీసీలు కారుమంచి నాగమల్లేశ్వరరావు, పీ రత్నకుమారి, తలారి మహేష్, మాజీ ఎంపీటీసీ బీవీ రాఘవులు, స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్, పలు గ్రామాల సర్పంచ్‌లు పీ త్రినేత్రి, జీ విజయ భారతి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శం

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే కైలే



హెల్త్ క్లినిక్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉప్పాలహారిక, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

వానపాముల(పెదపారుపూడి): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా మారిందని జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వానపాముల గ్రామంలో నూతనంగా సుమారు రూ.84 లక్షలతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెల్ కేంద్ర భవనాలను వారు శనివారం ప్రారంభించారు. జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క వానపాముల గ్రామంలోనే సుమారు రూ.84 లక్షలకు పైగా అభివృద్ధి పనులు చేసిన ఘనత వైఎస్సార్ సీపీదే అన్నారు. ముఖ్యమంత్రి జగన్ గ్రామాల్లో హెల్త్ క్లినిక్‌లను, సచివాలయాలను ఏర్పాటు చేయటం వల్లన ఎంతో మందికి మేలు జరుగుతున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను 99 శాతం అమలు చేసి చరిత్ర సృష్టించారని తెలిపారు. కొద్ది నెలల్లో జరిగే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని అశ్వీదించాలని కోరారు. పామర్రు మార్కెట్ యార్డు చైర్మన్ తుమ్మల ఉషారాణి, ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, స్థానిక పీఏసీఎస్ బ్యాంక్ చైర్‌పర్సన్ పల్లా అరవింద్, సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, సర్పంచ్‌లు పాతూరి రమేష్, పుణుకొల్లు శివరామప్రసాద్, దూడల లోకేశ్వరీ,గోళ్ళ సోమేశ్వరరావు, జువ్వనపూడి రాజు, అప్పికట్ల ఆశాజ్యోతి, వైఎస్సార్ సీపీ నాయకులు ఎలిసి డేవిడ్‌రాజు, మెండెం ఏలీయా, తుమ్మల కోటేశ్వరరావు, దూడల నాగర్జున, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ

వానపాముల(పెదపారుపూడి): ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అవ్వాతాతల పింఛన్ రూ.3 వేలు అందించి మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వానపాముల సచివాలయం వద్ద మండలంలో కొత్తగా మంజూరైన పింఛన్లను శనివారం జెడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారికతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమంతోపాటు అభివృద్ధి చేస్తున్న వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించాలని కోరారు. జెడ్పీ చైర్మన్ ఉప్పాల హారిక తదితరులు పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ



గుడ్లవల్లేరు: అయోధ్యలో నిర్మించిన రామాలయంలో రాముల వారి విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ఈ నెల 22వ తేదీన ఆ రాముల వారి వద్ద పూజింపబడిన అక్షింతలను వడ్లమన్నాడులోని భక్తులకు శనివారం పంపిణీ చేశారు. స్థానిక రామాలయంలో పూజాదికాలను వేద పండితులు నిర్వహించారు. వ్యవసాయ సలహా కమిటీ జిల్లా డైరెక్టర్ పెన్నేరు ప్రభాకరరావు, శ్రీ కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి తదితరులు పాల్గొన్నారు.

మహా శివుని విగ్రహం ఏర్పాటు



గుడ్లవల్లేరు: చంద్రాల శివారు సింగలూరులోని శ్మశాన వాటిక నిర్మాణంలో భాగంగా సంఘ సేవకుడు, శ్మశాన వాటిక అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు సంయుక్తంగా మహా శివుని విగ్రహాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ శ్మశాన వాటిక ప్రహరీకి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి రూ.10 లక్షల నిధులు కేటాయించారు. కార్యక్రమంలో శ్మశాన అభివృద్ధి కమిటీ కార్యదర్శి ఉద్దంటి శివ నాగ మల్లేశ్వరరావు, సభ్యులు నందం శ్రీనివాసరరావు, మాచర్ల రమణయ్య, కోట పైడేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హుండీ కానుకల ఆదాయం రూ.23.40 లక్షలు

ముదినేపల్లి రూరల్ : ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం – చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీల ఆదాయం 86 రోజులకు రూ.23,40,304 వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. అదేవిధంగా 9 గ్రాముల బంగారం, 1.3 కిలోల వెండి భక్తులు సమర్పించినట్టు చెప్పారు. గుడివాడ డివిజన్ ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. శ్రీదుర్గ శివసాయి బృందం సేవా కమిటీ సభ్యులు, వీవీధ ఆలయాల మేనేజర్లు, సిబ్బంది, స్థానిక ప్రముఖుడు బుసనబోయిన ఆంజనేయులు, వీఆర్వో రామసుబ్బయ్య పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రా టీమ్‌కు టీషర్ట్స్ అందజేత

మండవల్లి: ఆడుదాం – ఆంధ్ర పోటీలలో మండవల్లి సచివాలయ పరిధి నుంచి మండల స్థాయికి ఎంపికైన జట్టుకు ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు శనివారం టీషర్ట్స్, క్యాప్స్ మండవల్లిలో అందజేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యార్థుల్లో నిబిడీకృతమై ఉన్న ఆసక్తిని వెలికి తీసి, వారిని ఉత్తమ క్రీడాకారులుగా రూపొందించడానికి ఆడుదాం – ఆంధ్ర కార్యక్రమం ప్రవేశపెట్టినట్టు వీర్రాజు తెలిపారు. సర్పంచ్ మెండా ఝాన్సీ వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలి



మొవ్వ: ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ వసతి గృహాల్లో చదివిన అనే మంది పలు రంగాల్లో ఉన్నతులుగా ఎదగారని, ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఉయ్యూరు డివిజన్ అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ బి.మెహన్‌రావు విద్యార్థులకు సూచించారు. మొవ్వ గ్రామంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ప్రతిభ గల పూర్వ విద్యార్థులకు, పదో తరగతి వసతి గృహం విద్యార్థులకు ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ వసతి గృహంలో చదివి 10 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన షణ్ముఖ సాయి విద్యార్థులకు పలు సూచనలందించగా హెచ్‌డబ్ల్యూవోలు జి.శ్యామ్యూల్, టి.వెంకటేశ్వరమ్మ, జ్ఞాన సుందరి, శైలజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన



బహుమతులు స్వీకరించిన విద్యార్థులతో ఆర్డీఓ పద్మావతి

గుడ్లవల్లేరు: సిస్టమేటిక్ ఓటర్స్ ఎలక్ట్రోరల్ ఎడ్యుకేషన్ అండ్ పాటిఫికేష న్ (ఎస్‌వీఈఈపీ) గూర్చి వివరిస్తూ శనివారం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థులతో నాటికల ప్రదర్శన నిర్వహించారు. అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఓ టు విలువ, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థునులకు ప్రయోగాత్మకంగా విశదీకరించా రు. ఆర్డీఓ పి.పద్మావతి చేతుల మీదుగా విజేతలకు బహుమతుల ప్రదానం చేశా రు. తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ సుల్తాన్, మెంటార్ డాక్టర్ కరుణకుమార్ పాల్గొన్నారు.

10 నుంచి మండల స్థాయి 'ఆడుదాం ఆంధ్రా'

మండవల్లి: ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడలు ఈ నెల 10 నుంచి ప్రారంభమవుతాయని ఎంపీడీఓ టీకే వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని భైరవపట్నం సాయిబాబా మందిరం వద్ద అన్ని సచివాలయాల క్రికెట్ టీములు, లోకుమూడి సచివాలయం వద్ద ఖోఖో టీములు, మండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద అన్ని సచివాలయాల వాలీబాల్, బ్యాడ్మింటన్ టీమ్‌లు పాల్గొనాలని ఎంపీడీఓ కోరారు.

అక్షింతల కలశాలతో గ్రామోత్సవం

పామర్రు: స్థానిక విష్ణాలయంలో అయోధ్య నుంచి తెచ్చిన అక్షింతలు, తోరణాలు, ఫొటోలను ఇంటింటికీ పంపిణీ కార్యక్రమం శనివారం పామర్రు శాఖ విశ్వహిందూ పరిషత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత వేణుగోపాలస్వామి ఆలయంలో విశేషంగా పూజాధికాలను చేశారు. తదుపరి గ్రామంలో మేళ తాళాలతో రామచంద్ర స్వామివారి అక్షింతల కలశాలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. విష్ణాలయం నుంచి జమ్మిచెట్టుసెంటర్ ద్వారా మరలా ఆలయానికి చేరుకున్నారు. ఇంటింటికీ తిరిగి అందరికీ అక్షింతలను, అయోధ్యరాముల వారి ఆలయం ఫొటోలను, స్టిక్కర్లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్, వీహెచ్‌పీ సభ్యులు ఆళ్ల రామిరెడ్డి, బొమ్మారెడ్డి కోటిరెడ్డి, పువ్వాడ శ్రీనివాసరావు, ఉరివి శ్రీకాంత్, పువ్వాడ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి

11వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం

గుడివాడరూరల్: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయసేవాధికారి కమిటీ చైర్మన్ జి.సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మండల న్యాయసేవాధికార కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఆంధ్ర నలందా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని సమాజంలో ఆడ పిల్లలు, చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కుల గురించి చిన్నారులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు స్పష్టంగా తెలియచేయాలన్నారు. బాల్య కార్మికుల వ్యవస్థను నిర్మూలించి, బాల్య వివాహాలను అరికట్టే విధంగా అన్ని చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను బాలికల తల్లిదండ్రులకు అర్థమయ్యే విధంగా సంబంధిత అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే స్థానికులు ఐసీడీఎస్ అధికారులు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీస్రవంతి, న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు, న్యాయసేవాధికార సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక భావన అందరికీ ఉండాలి

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పెదమద్దాలి(పామర్రు): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనను అలవర్చుకోవాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదమద్దాలి శివారు కొత్త పెదమద్దాలి (కొత్తూరు)లోని శ్రీ దాసాంజనేయస్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే ధ్వజస్తంభానికి విశేషంగా పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఎంతో కాలంగా ఉన్న ఈ దేవాలయానికి కొత్తగా ధ్వజస్తంభం ఏర్పాటు చేయటం ఎంతో అభినందనీయమన్నారు. కలిదిండి సత్యనారాయణ దంపతుల సౌజన్యంతో ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. ఐఆర్ఎస్ చాతరాజుపల్లి సుబ్రమణ్యం, స్థానికులు కానోళ్ల దక్షిణామూర్తి, నవులూరి వీర వెంకయ్య, శ్రీను, రాజులపాటి వెంకటేశ్వరరావు, నల్లూరి నాంచారయ్య, బరమా ఏడుకొండలు, ఎంపీపీ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె. స్వరూపరాణి, వైస్ఎంపీపీ ఏ శ్రీనివాసరావు, ఏ రమాదేవి, ఎంపీటీసీలు కె.రాజ్యలక్ష్మీ, మహేష్, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలే ప్రభుత్వ లక్ష్యం

పెదమద్దాలి(పామర్రు): గ్రామాలలో సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తోందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకుని లబ్ధిపొందాలని పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని పెదమద్దాలి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అన్ని రకాల సేవలను ఆదే గ్రామంలో అందించాలనే ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. సచివాలయం, ఆర్‌బీకేలు రూ.75 లక్షల నిధులతో నిర్మించారురు. గ్రామ సర్పంచ్ బందెల జర్సీ శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, ఎంపీటీసీ కాకొళ్లు రాజ్యలక్ష్మీ, పీ రత్నకుమారి, మహేష్, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు రామ్ ప్రసాద్, స్థానికులు బందెల జయరాజు, జెఎస్ఆర్, కాకొళ్లు భరత్‌కుమార్, సుంకర శ్రీధర్, గోరిపర్తి మల్లిఖార్జునరావు, కాకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠగా 'ఆడుదాం ఆంధ్రా'



దొండపాడులో క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు

గుడివాడరూరల్: మండలంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు ఉత్కంఠగా సాగుతున్నాయి. మోటూరు, చౌటపల్లి, మల్లాయపాలెం సచివాలయాల పరిధిల్లోని జడ్పీ పాఠశాలల క్రీడా ప్రాంగణాల్లో జరుగుతున్న క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా దొండపాడు గ్రామంలో ఎంపీపీ గద్దే పుష్పరాణి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ క్రీడాకారులకు క్రీడా పరికరాలు, క్రీడా దుస్తులను శనివారం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లోని విద్యార్థులు, యువత, మహిళలను క్రీడాల్లో రాణించే విధంగా ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు ప్రభుత్వం తగిన శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. దొండపాడు పంచాయతీ కార్యదర్శి స్నేహలత, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), వలంటీర్లు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

70 మందికి వైద్య పరీక్షలు



వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ వేదరాజ్

పెదసనగల్లు(మొవ్వ): మండలంలోని పెదసనగల్లు గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్‌లో 70 మందికి వైద్య సేవలు అందించారు. మొవ్వ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వేదరాజ్ రోగులకు బీపీ, షుగర్‌తో పాటు పలు రకాల పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్‌తో పాటు ఏఎన్ఎం అయ్యంకి జ్యోతి, సీహెచ్‌వో గండ్రపు స్వీటీ, ఆరోగ్య కార్యకర్త కే రామాంజనేయులు, 104 డీఈవో కే కోమలి ఆశా వర్కర్లు సహకరించారు.

110 మందికి వైద్య సేవలు

కూచిపూడి(మొవ్వ): మండలంలోని కూచిపూడి గ్రామంలోని రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయంలో శనివారం నిర్వహించిన షుగర్ సమస్యల పై నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ద్వారా 110 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ ఆస్పత్రిలో షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ డీవీ రమణ కుమారి కూచిపూడి, పెదపూడి, మొవ్వ, భట్లపెనుమర్రు గ్రామాల నుంచి విచ్చేసిన రోగులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు అందచేశారు. ఈ శిబిరానికి హాస్పటల్ ఏవో జొన్నలగడ్డ హనుమకుమార్, సిబ్బంది సహకరించారు.